సూర్య
www.suryaa.com
# ప్రజ్ఞ

suryaapragnamagazine@gmail.com




జాబ్ కేలండర్ విషయం ఏమిటి?

బుధవారం 11 జూన్ 2025
పేజీలు 8



# DSC (S.A. SOCIAL ) MODEL PAPER

SSC, RRB, PSC REASONING ★ GENERAL ENGLISH



జాగ్రఫీ

ప్రజ్ఞ సంచిక కోసం క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి





వీక్లీ రౌండప్




# ఏ.పి & తెలంగాణా ప్రభుత్వాలు
# జాబ్ కేలండర్ విషయం ఏంటి?

**చెప్పటానికి చేయడానికి చాలా తేడా ఉంటుంది. ఇన్‌స్టంట్ ప్రయోజనాలనాశించి చెప్పేస్తారు. తీరా ప్రయోజనాలు పొందిన తర్వాత చేయడానికి నత్తనడకను అనుసరిస్తారు. నిరుద్యోగ నిర్మూలన అనేది ఎన్నికల మానిఫెస్టోలలో ఎవర్‌గ్రీన్ విషయం. ఇది ఎప్పుడూ రాజకీయ నాయకుల ప్రసంగాలలో నానుతూ ఉండాలి. తీరా గెలిచిన తరువాత నిరుద్యోగ నిర్మూలన కాస్తా చివరి ఆప్షన్ అవుతుంది.**

ఉభయ తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు తాము గెలిచిన తరువాత బోలెడన్ని ఉద్యోగాలతో కేలండర్‌లు అన్నారు. మొదటి ప్రయారిటీ అన్నారు. గెలిచిన తరువాత సంవత్సరాలు గడుస్తున్నా ఉద్యోగాల కేలండర్ కొరకు నిరీక్షణలు, పోరాటాలు తప్పడం లేదు. ప్రభుత్వాలు అనేవి ఏ పార్టీల నుండైనా రానీయండి. అన్ని ప్రభుత్వాల వైఖరి ఒక్కటే. వర్షం అనేది అదనులో పదునుగా కురవాలి. అదను తప్పిన తరువాత పడే వర్షం సముద్రం పాలవుతుంది. మనకు ఉపయోగపడదు. ఉద్యోగార్థులకు కూడా ఒక సర్టైన్ పిరియడ్ ఉంటుంది. ఆ తరువాత వారి వయసులు దాటిపోతాయి. ఇది ప్రభుత్వాలు గమనించాలి.

**తెలంగాణ**

తెలంగాణలో ఇంచుమించుగా గత ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్లు అన్నింటికి పరీక్షలు నిర్వహించి ఉద్యోగాలు ఇచ్చేసారు. మరికొన్ని రిక్రూట్‌మెంట్ తుదిదశలో ఉన్నాయి. తదుపరి సుమారు 27వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్‌లు రానున్నాయని సమాచారం. అలానే గ్రూప్–4 మరియు గ్రూప్–3 కలిపి ఒకటే రిక్రూట్‌మెంట్ చేయాలనేది తెలంగాణా ప్రభుత్వ ఆలోచనలా ఉన్నది. ఉద్యోగ ఖాళీల వివరాల సేకరణలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. అయితే ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరన్నర కావస్తున్నా స్పష్టమైన జాబ్ కేలండర్ ప్రకటించడం లేదని నిరుద్యోగులు ఆందోళనలు గట్టిగానే చేస్తున్నారు. నిరుద్యోగులు ఆందోళనలు చేస్తున్నప్పుడల్లా ముఖ్యమంత్రిగారు ప్రత్యక్షంగానో, పరోక్షంగానో స్పందిస్తున్నారు. ఆంధ్రాలో అయితే ఈ ముచ్చటే లేదు.

తెలంగాణాలో వెనకా ముందు అయినా ఖచ్చితంగా ఉద్యోగ ప్రకటనలు వస్తాయి. అవి కేలండర్ రూపంలో ఉంటే మంచిది. ఫలానా టైమ్‌లో నోటిఫికేషన్ వస్తుంది – పరీక్ష జరుగుతుంది – ఫలితాలు వస్తాయి – ఉద్యోగాలొస్తాయి అన్నదానిలో స్పష్టత ఉంటే యువత సివిల్స్ లాగా కుదురుగా కూర్చొని చదవటానికి అవకాశం ఉంటుంది. అలా కాక ఉద్యోగ ప్రకటనలు వస్తాయి.... వస్తాయి... ఎప్పుడొస్తాయి? అనే ఆకాశగంగ సిద్ధాంతం ఉంటే ఉద్యోగార్థులకు విలువైన కాలహరణం అవుతుంది.

**ఆంధ్రప్రదేశ్ - జనవరిలో కేలండర్....?**

**ప్రభుత్వాలు ఉద్యోగాల ప్రకటనల పట్ల ఉద్యోగార్థుల్లో విశ్వసనీయత కల్పించాలి. ఎన్నికలపుడే నోటిఫికేషన్లు అనే ఒక చెడ్డ సంప్రదాయాన్ని వదిలేయాలి. ఏ సంవత్సరానికా సంవత్సరం ఉన్నన్ని ఖాళీలతో నోటిఫికేషన్లు ఇవ్వాలి. వీటిని ముందుగానే కేలండరు రూపంలో ప్రకటించాలి. ఫలానా టైమ్‌లో నోటిఫికేషన్ వస్తుంది, పరీక్ష జరుగుతుంది, ఫలితాలు వస్తాయి, ఉద్యోగాలొస్తాయి అన్నదానిలో స్పష్టత ఉంటే యువత సివిల్స్ లాగా కుదురుగా కూర్చొని చదవటానికి అవకాశం ఉంటుంది.**




ఆంధ్రప్రదేశ్‌లో కూడా గత ప్రభుత్వం ఇచ్చిన అనేక ఉద్యోగ ప్రకటనలకు పరీక్షలు జరుగుతున్నాయి. ప్రస్తుతం యువత డిఎస్సీ పరీక్షలు రాస్తున్నారు. ఇవన్నీ జులై నెల వరకు ఒక కొలిక్కి తెచ్చి వచ్చే జనవరికి నూతన జాబ్ కేలండర్ ఇచ్చే దిశగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇందులో భాగంగానే గ్రూప్–1 150పోస్టులు మరియు ఎండోమెంట్ 137 పోస్టులు, ఇంకా గ్రూప్–2 కి సంబంభించి రెవిన్యూ పోస్టులు... ఇలా ఎన్నో రాబోయే కేలండర్‌లో ప్రకటిస్తారని ఉద్యోగార్థులు ఆశిస్తున్నారు. ఉన్నత విద్యాశాఖ మంత్రి శ్రీ నారా లోకేష్‌గారు గతంలో చేసిన యువగళం యాత్రలో ఇచ్చిన ప్రధాన హామీ ఉద్యోగాల కేలండర్ ప్రకటిస్తామనేది.

అయితే ప్రభుత్వం వచ్చి ఇటీవలే ఒక సంవత్సరం సెలబ్రేషన్స్ జరిగాయి. ఆరువేల ఉద్యోగాలకి పైబడి కానిస్టేబుల్, మెయిన్స్ పరీక్షలు ఇటీవల నిర్వహించారు. నిరుద్యోగుల పట్ల ప్రభుత్వానికి ఒక ఖచ్చితమైన కన్‌సర్న్ ఉన్నది అని అర్థం అవుతున్నది.

అయితే సాధ్యమయినంత త్వరగా జాబ్ కేలండర్ విడుదల చేయాలని, ప్రక్రియ మొత్తం ఒక సంవత్సరంలో పూర్తి చేయాలని యువత కోరుతున్నారు. నాకు తెలిసిన సమాచారం ప్రకారం కేలండర్ రూపంలోనే ఉద్యోగాల ప్రకటన వచ్చే జనవరికి ఉండవచ్చు. ప్రస్తుతం గత ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్లకు రిక్రూట్‌మెంట్ ప్రక్రియ వేగంగానే జరుగుతున్నది.

**నమ్మకం కలిగించాలి :-**

ప్రభుత్వాలు ఉద్యోగాల ప్రకటనల పట్ల ఉద్యోగార్థుల్లో విశ్వసనీయత కల్పించాలి. ఈ విశ్వసనీయత ఉద్యోగ ప్రకటనలు వెలువడినప్పటినుండి రిక్రూట్‌మెంట్ పూర్తయ్యేవరకు చూపగలగాలి. సంవత్సరాలకు సంవత్సరాలు ఉద్యోగాల ప్రకటనలకు వేచి చూడాలి అంటే అంత నిగ్రహం, ఓర్పు యువతకు ఉండవు. ఇలా వేచి చూసే పద్ధతి కూడా మంచిది కాదు. ఒక వన్ ఇయర్ ఓకే, సరే రెండు సంవత్సరాలు. కానీ పంచవర్ష ప్రణాళికలాగా ఐదేసి సంవత్సరాలు పడితే అసలు ఆశే చచ్చిపోతుంది. గొప్ప గొప్ప చదువులు చదివి కూడా పదివేలకు, పదిహేను వేలకు ఉద్యోగాలు చేసుకుంటూ కనీస జీవన ప్రమాణాలు లేకుండా పోతాయి. శక్తియుక్తులుండి కూడా ప్రభుత్వ పథకాలపై ఆధారపడాల్సి వస్తుంది. ఎ.పి.లో పరిశ్రమల ద్వారా ఉద్యోగాలు కల్పించాలని, ప్రభుత్వ – ప్రైవేటు భాగస్వామ్యం పరిఢవిల్లాలని అనే కార్యక్రమం (3–పి) జరుగుతోంది. దీనివల్ల ఉద్యోగాలు వస్తాయి. కానీ ఆ ఉద్యోగాలలో ఇచ్చే జీతాలు జీవన ప్రమాణాలను మార్చబడవు. సంవత్సరానికి ఒకసారి, క్రితం సంవత్సరం ఖాళీ అయిన ఉద్యోగాలకు (ఎన్ని ఉంటే అన్ని) ప్రకటనలు ఇస్తే ఇష్టం ఉన్నవారు స్పందిస్తారు. లేకపోతే లేదు. ప్రభుత్వాలు ఈ ఒక్కపని చేస్తే చాలు. కేలండర్ ఇస్తే చాలు. ఎవరయితే కష్టపడి చదువుకుంటారో వాళ్ళకి ఉద్యోగాలు వచ్చేస్తాయి. రాని వాళ్ళు వేరే ఆప్షన్స్ చూసుకుంటారు. ప్రభుత్వంపై ఒత్తిడి ఉండదు.

ఉభయ రాష్ట్ర ప్రభుత్వాలు ఈ చిన్న లాజిక్ మిస్సవుతున్నాయి. ఎన్నికలపుడే నోటిఫికేషన్లు అనే ఒక చెడ్డ సంప్రదాయాన్ని వదిలేయాలి. ఏ సంవత్సరానికా సంవత్సరం ఉన్నన్ని ఖాళీలతో నోటిఫికేషన్లు ఇస్తే ప్రభుత్వ బాధ్యత తీరుతుంది. అది కూడా కేలండర్ రూపంలో ఉంటే విశ్వసనీయత పెరుగుతుంది. మనదేశంలోని కొన్ని రాష్ట్రాలు కర్ణాటక, తమిళనాడు ఆల్రెడీ కేలండర్‌ల ప్రకటనలు జారీ చేస్తూ రిక్రూట్ చేస్తున్నాయి. ఈ బాటలో మన ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు ఎందుకు ప్రయత్నించకూడదు? దీనికి కావల్సిందల్లా ప్రభుత్వాల్లో గట్టి చిత్తశుద్ధి.



**హిస్టరీ రఫీసార్**
**అసిస్టెంట్ ప్రొఫెసర్**
**సెల్: 9848827238**

# అంతర్జాతీయం

**జూన్ 2 - జూన్ 8**

- కెనడాలో జరుగనున్న జీ–7 దేశాల శిఖరాగ్ర సమావేశానికి ప్రధాని నరేంద్ర మోదీమోదీని కెనడా ప్రధాని ఆహ్వానించారు.
- బంగ్లాదేశ్‌లోని మహమ్మద్ యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం ఆ దేశ జాతిపితగా బంగబంధు షేక్ ముజిబుర్ రెహమాన్ పేరును తొలగించింది
- దక్షిణ కొరియాలో జరిగిన దేశాధ్యక్ష ఎన్నికల్లో లిబరల్ పార్టీ అభ్యర్థి లీజే–మ్యుంగ్ 85 శాతానికిపైగా ఓట్లతో ఘన విజయం సాధించారు
- అవినీతి ఆరోపణల నేపథ్యంలో మంగోలియా ప్రధాని ఓయున్ ఎర్డెన్ పదవికి రాజీనామా చేశారు.
- ఇటలీలోని సిసిలీలో మంచుతో కప్పబడిన 'మౌంట్ ఎట్నా' అగ్నిపర్వతం విస్ఫోటనం చెందింది.
- హైదరాబాద్ వేదికగా జరిగిన మిస్ వరల్డ్ 2025 కిరీటాన్ని థాయ్‌లాండ్ సుందరి ఓపల్ సుచాత చువాంగ్ సొంతం చేసుకున్నారు.
- ఉక్రెయిన్ చేపట్టిన 'ఆపరేషన్ స్పైడర్‌వెబ్'కు ప్రతీకారంగా ఉక్రెయిన్‌లోని వివిధ ప్రాంతాలపై రష్యా సేనలు 400కు పైగా డ్రోన్లు, 40కి పైగా క్షిపణులను ప్రయోగించాయి. ఈ దాడుల్లో ఆరుగురు మరణించారు.
- కొవిడ్ కేసుల సంఖ్య పెరుగుతున్నవేళ, వైరస్‌ను ఎదుర్కొనేందుకు అమెరికా పరిశోధకులు 'ఎంఆర్ఎన్ఏ వ్యాక్సిన్'ను అభివృద్ధి చేశారు.
- భారత్, ఇంగ్లండ్ మధ్య జరుగబోయే టెస్టు సిరీస్‌లలో విజేతకు ఇచ్చే ట్రోఫీ పేరు ఇక నుంచి టెండూల్కర్–అండర్సన్ ట్రోఫీగా మారనుంది.
- ప్రతిష్టాత్మక ఫ్రెంచ్ ఓపెన్ మహిళల సింగిల్స్ టైటిల్‌ను అమెరికా యువ సంచలనం కోకో గాఫ్ గెలుచుకుంది.

# వీక్లీ రౌండప్

# జాతీయం

**జూన్ 2 - జూన్ 8**

- జమ్ము–శ్రీనగర్‌ను అనుసంధానం చేసేందుకు ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన సింగిల్ ఆర్చ్ రైల్వే వంతెనను ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు.
- ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌లో మరోసారి ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.
- అమర్‌నాథ్ యాత్రను ఈ ఏడాది జూలై 3 నుంచి ఆగస్టు 9 వరకు కేవలం 38 రోజులు మాత్రమే నిర్వహించేందుకు కేంద్రం నిర్ణయం తీసుకుంది.
- బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వద్ద ఆర్‌సీబీ విజయోత్సవ సంబరంలో జరిగిన తొక్కిసలాటలో 11 మంది మృతిచెందారు.
- త్రివిధ దళాలకు ఈ ఏడాది గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రకటించిన రాష్ట్రపతి విశిష్ఠ సేవా పతకాలను ప్రదానం చేశారు.
- బీటెక్ ఫస్టియర్ అడ్మిషన్లను ఆగస్టు 14లోపు ముగించాలని అఖిల భారత సాంకేతిక విద్యామండలి (ఏఐసీటీఈ) ఆదేశించింది
- అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియంలో పంజాబ్ కింగ్స్‌తో జరిగిన ఫైనల్‌లో ఆర్‌సీబీ.. ఆరు పరుగుల తేడాతో ఉత్కంఠ విజయం సాధించింది. 18 ఏండ్ల విరామం తర్వాత జూన్ 3, 2025న ఆర్‌సీబీ తొలిసారి ఐపీఎల్ ట్రోఫీని సగర్వంగా ముద్దాడింది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు రూ.20 కోట్ల ప్రైజ్ మనీని, రన్నరప్ పంజాబ్ కింగ్స్‌కు రూ. 12.5 కోట్ల ప్రైజ్‌మనీ దక్కింది.

ఫెయిర్ ప్లే అవార్డు (చెన్నై సూపర్ కింగ్స్) రూ.10లక్షలు
ప్రసిద్ధ్ కృష్ణ (పర్పుల్ క్యాప్) రూ.10లక్షలు
సాయి సుదర్శన్ (ఆరెంజ్ క్యాప్) రూ.10లక్షలు
సూర్యకుమార్ యాదవ్ (మోస్ట్ వాల్యుబుల్ ప్లేయర్ ఆఫ్ ది సీజన్) రూ.15లక్షలు.

# DSC (S.A. SOCIAL ) MODEL PAPER

**42. క్రింది వాటిని జత పరచండి.**

1. ఎమ్‌జీఆర్ — ఎ. 1965, 1971
2. జమ్ము కాశ్మీర్ రాజు — బి. బంగ్లాదేశ్
3. తూర్పు పాకిస్తాన్ — సి. డిఎమ్‌కె
4. భారత్, పాకిస్తాన్ యుద్ధం — డి. రాజా హరిసింగ్

1. ఎ,బి,సి,డి  2. డి,సి,బి,ఎ
3. సి,డి,బి,ఎ  4. బి,సి,డి,ఎ

**43. రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ చట్టం 1956 ప్రకారం ఎన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు ఏర్పడ్డాయి**

1. 9 రాష్ట్రాలు, 4 కేంద్రపాలిత ప్రాంతాలు
2. 15 రాష్ట్రాలు, 5 కేంద్ర పాలిత ప్రాంతాలు
3. 14 రాష్ట్రాలు, 6 కేంద్రపాలిత ప్రాంతాలు
4. 7 రాష్ట్రాలు, 5 కేంద్ర పాలిత ప్రాంతాలు.

**44. భారత ప్రజాస్వామ్యానికి పరీక్షాకాలం వంటిది?**

1. 1985-95  2. 1975-85
3. 1986-90  4. 2000-2005

**45. తెలుగు దేశం పార్టీ తొలిసారిగా అధికారంలోకి వచ్చిన సంవత్సరం?**

1. 1982  2. 1985
3. 1987  4. 1989

**46. క్రింది వాటిని జతపరచుము.**

1. భారతీయ లోక్‌దళ్ — ఎ. పంజాబ్
2. డీఎంకే — బి. మ్యాన్ మార్
3. శిరోమణి అకాలీదళ్ — సి. 356వ అధికరణం
4. రాష్ట్రపతి పాలన — డి. జనతాపార్టీ
5. మొరార్జీదేశాయ్ — ఇ. ఉత్తరప్రదేశ్
6. తెలుగుదేశం పార్టీ — ఎఫ్. తమిళనాడు
7. బర్మా — జి. ఎన్‌టిఆర్

1. ఎ,బి,సి,డి,ఇ,ఎఫ్,జి
2. జి, ఎఫ్,ఇ,డి,సి,బి,ఎ
3. ఇ,ఎఫ్,ఎ,సి,డి,జి,బి
4. డి,ఇ,ఎఫ్,జి,బి,ఎ,సి

**47. క్రింది వాటిని జతపరచండి**

1. ప్రపంచశాంతి — ఎ. పారిస్
2. ఐక్యరాజ్యసమితి — బి. హేగ్
3. అంతర్జాతీయ న్యాయస్థానము — సి. 1945
4. ప్రపంచ ఆరోగ్యసంస్థ — డి. యుఎన్‌ఓ
5. యునెస్కో — ఇ. జెనీవా

1. ఎ,బి,సి,డి,ఇ  2. ఇ,డి,సి,బి,ఎ
3. డి,సి,బి,ఇ,ఎ  4. సి,డి,ఇ,బి,ఎ

**48. క్రింది వాటిని జతపరచండి.**

1. యూనిసెఫ్ — ఎ. వీటో అధికారం
2. యుఎన్‌ఓ ముఖ్య అధికారి — బి. బాలల అత్యవసర నిధి
3. శాశ్వత సభ్యదేశాలు — సి. అమెరికా
4. కమ్యూనిస్ట్ శిబిరం — డి. సెక్రటరీ జనరల్
5. పెట్టుబడిదారీ శిబిరం — ఇ. రష్యా

1. బి,డి,ఎ,ఇ,సి  2. ఎ,బి,సి,డి,ఇ
3. ఇ,డి,సి,బి,ఎ  4. డి,సి,బి,ఎ,ఇ

**49. క్రింది వాటిని జతపరచండి.**

1. కాంగో స్వాతంత్ర్యం — ఎ. చిలి
2. అమెరికా గూఢాచారి సంస్థ — బి. 1960
3. ఎస్. అల్లెండీ — సి. 1975
4. అంగోలా స్వాతంత్ర్యం — డి. తాలిబన్లు
5. ఆఫ్ఘనిస్తాన్ లోని తీవ్రవాదులు — ఇ. సిఐఎ

1. ఇ,డి,సి,బి,ఎ  2. ఎ,బి,సి,డి,ఇ
3. డి,సి,బి,ఎ,ఇ  4. బి,ఇ,ఎ,సి,డి

**50. క్రింది వాటిని జతపరచండి.**

1. ప్రచ్ఛన్న యుద్ధం — ఎ. అణుప్రమాదం
2. సోషలిష్టు వ్యవస్థ — బి. 1984
3. చెర్నోబిల్ సంఘటన — సి. అమెరికా, రష్యా
4. భోపాల్ గ్యాస్ దుర్ఘటన — డి. కాగడాలు పట్టుకున్నవాళ్ళు
5. మైరా పైబి — ఇ. రష్యా

1. ఇ,డి,సి,బి,ఎ  2. సి,ఇ,ఎ,బి,డి
3. ఇ,డి,బి,ఎ,సి  4. ఎ,బి,సి,డి,ఇ

**51. ఉచిత న్యాయ సహాయం పొందటానికి వార్షిక ఆదాయం ఎంత ఉండాలి?**

1. ఒక లక్ష రూపాయల కంటే ఎక్కువ
2. రూ. 50 వేల రూపాయలు
3. ఒక లక్ష రూపాయల కంటే తక్కువ
4. రెండు లక్షల రూపాయలు


**52. మణిపూర్ రాజ్యాన్ని భారతదేశంలో విలీనం చేసిన సంవత్సరం?**

1. 1995  2. 1947
3. 1949  4. 1965

**53. బొట్టు బొట్టుగా కారే నీటి కుళాయి వల్ల సంవత్సరానికి ఎన్ని లీటర్ల నీరు వృథా అవుతుంది?**

1. 1300 లీటర్లు  2. 1500 లీటర్లు
3. 1200 లీటర్లు  4. 1800 లీటర్లు

**54. పెన్సిల్‌లో వ్రాయడానికి ఉపయోగపడే ఖనిజం పేరు ఏమిటి?**



1. గ్రాఫైట్  2. చార్కోల్
3. కోల్  4. పైవన్నీ

**55. ప్రపంచంలోనే అతి పురాతన శిలలు ఎక్కడ కలవు?**

1. పశ్చిమ ఆస్ట్రేలియా  2. ఉత్తర అమెరికా
3. అంటార్కిటికా  4. దక్షిణ అమెరికా

**56. కంప్యూటర్ పరిశ్రమలు ఉపయోగించే సిలికాను దేనినుండి తీస్తారు?**

1. అల్యూమినియం  2. క్వార్ట్జ్
3. బాక్సైట్  4. ఏదీకాదు

**57. మొదటి వేలా శక్తి కేంద్రాన్ని (టైడల్ ఎనర్జీ స్టేషన్) ఎక్కడ నిర్మించారు?**

1. రష్యా  2. కెనడా
3. నార్వే  4. ఫ్రాన్స్

**58. ప్రపంచంలోనే అధిక సంఖ్యలో భూ ఉష్ణ శక్తి కేంద్రాలను కలిగి ఉన్న దేశం ఏది?**

1. ఫ్రాన్స్  2. రష్యా
3. అమెరికా  4. న్యూజిలాండ్

**59. పది సంవత్సరాల వయస్సున్న బాలుడు ఒక తివాచీల కర్మాగారంలో పనిచేస్తున్నట్లయితే క్రింది ఏ ప్రాథమిక హక్కును ఉల్లంఘిస్తున్నట్లు?**

1. పీడనాన్ని నిరోధించే హక్కు
2. స్వాతంత్ర్యపు హక్కు
3. సమానత్వ హక్కు
4. రాజ్యాంగ పరిహార హక్కు

**60. నేపాల్ ప్రజలు ఏ సంవత్సరంలో దేశానికి కొత్త రాజ్యాంగాన్ని ఏర్పరచుకున్నారు?**

1. 2015  2. 2014
3. 2002  4. 2001

**61. ఈవీఎంలను ఉపయోగించటం వలన మనం బ్యాలెట్ పత్రాలు తయారీని ఆపి, ఎన్ని లక్షల చెట్లను రక్షించుకోగలిగాము?**

1. 1,50,000  2. 1,25,000
3. 1,43,000  4. 1,30,000

**62. రౌలత్ చట్టం ఎపుడు అమలులోకి వచ్చింది?**

1. 1918, జనవరి 10
2. 1920 ఏప్రిల్ 10
3. 1919 మార్చి 10
4. 1919 డిసెంబరు 10

**63. పశ్చిమ బెంగాల్ కేక్ మజ్దూర్ సమితి వర్సెస్ పశ్చిమబెంగాల్ రాష్ట్రం 1996లో ప్రభుత్వం క్రింది ఏ వ్యక్తికి నష్ట పరిహారం చెల్లించాలని తీర్పునిచ్చింది?**

1. హకీమ్ షేక్  2. రహీమ్ షేక్
3. అజారుద్దీన్ షేక్  4. మహమ్మద్ షేక్

**64. భారతదేశంలో గణతంత్ర రాజ్యాంగం ఏర్పడిన తర్వాత సుప్రీంకోర్టుని ఎప్పుడు ఏర్పాటు చేసారు?**

1. 1950, ఆగష్టు 26  2. 1950 జనవరి 26
3. 1947 జనవరి 26  4. 1950 ఏప్రిల్ 20

**65. ఆంధ్రప్రదేశ్ (అమరావతి) తెలంగాణ (హైదరాబాద్) లో ప్రత్యేక హైకోర్టులు ఎప్పుడు ఏర్పాటు చేసారు?**

1. 2018 జనవరి 1  2. 2019 జనవరి 1
3. 2016 మే 7  4. 2017 జూన్ 5

**66. భారతదేశంలో మొదటి గవర్నర్ జనరల్ ఎవరు**

1. వారన్ హేస్టింగ్స్  2. లార్డ్ మౌంట్ బాటెన్
3. లార్డ్ రిప్పన్  4. వెల్లస్లీ

**67. బ్రిటీష్ ఇండియా చరిత్ర అనే మూడు అతి పెద్ద సంపుటాల పుస్తకాన్ని ప్రచురించిన వారు ఎవరు?**

1. జేమ్స్ లేండ్  2. జేమ్స్ మిల్
3. జేమ్స్ కిల్లర్  4. ఏదీకాదు

**68. ఆంగ్లేయుల మొదటి కర్మాగారం 1651లో ఏ నది ఒడ్డున స్థాపించబడినది?**

1. సరయు నది  2. యమునా నది
3. గోదావరి నది  4. హుగ్లీ నది

**69. క్రింది వాటిలో క్వాజి అనగా అర్థం ఏమిటి?**

1. కోశాధికారి  2. శాస్త్రవేత్త
3. న్యాయమూర్తి  4. వైద్యుడు

**70. వేరియర్ ఎల్విన్ ఆదిమ తెగలను గూర్చి రచించిన పుస్తకం పేరు ఏమిటి?**



1. నోట్స్ ఆన్ ద ఫోండ్స్
2. నోట్స్ ఆన్ ద ట్రైబల్స్
3. నోట్స్ ఆఫ్ ద ఫారెస్ట్
4. నోట్స్ ఆన్ ద గ్రీన్

**71. బహదూర్ షా జాఫర్ మొఘల్ రాజులలో చివరి వాడని అతని మరణానంతరం అతని వారసులెవరు రాజులుగా గుర్తించడం జరగదని ఈ క్రింది ఏ గవర్నర్ జనరల్ ప్రకటించడం జరిగింది?**

1. కర్జన్  2. డల్హౌసి
3. కానింగ్  4. మెకాలే

**72. బారక్పూర్‌లో తన సైనిక అధికారిపై దాడి చేసినందుకు క్రింది ఏ యువ సైనికుడిని 8 ఏప్రిల్‌న 1857నఉరి తీసారు?**

1. మంగళ్‌పాండే  2. యాదవ్ పాండే
3. సీతారాం పాండే  4. రంగాదేవ్ పాండే

**73. 1857 తిరుగుబాటులో తమ చురుకయిన పాత్రను పోషించినటువంటి స్త్రీలు ఎవరు?**

1. ఝాన్సీ లక్ష్మీబాయి
2. రాణి అవంతిబాయి లోధి
3. బేగం హజరత్ మహల్  4. పైవన్నీ

**74. ట్రాఫిక్ పోలీసు విధులకు సంబంధించి సరికాని అంశం**

1. రహదారి రద్దీని క్రమబద్ధీకరిస్తారు, ప్రజలను అప్రమత్తం చేస్తారు.
2. క్షతగాత్రులను అత్యవసర సహాయాన్ని అందిస్తారు.
3. రహదారి వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పిస్తారు.
4. రహదారి నియమాలను ఉల్లంఘించకపోయినా జరిమానా విధించుట.

**75. రహదారి భద్రత క్లబ్ లాంఛనంగా జనవరి 2010లో మొదట ఎక్కడ ప్రారంభించబడినది?**

1. బెంగుళూరు  2. చెన్నై
3. ఢిల్లీ  4. హైదరాబాద్

**76. చిన్నపిల్లలు రహదారిని దాటుటకు ఆచరించాల్సిన పద్ధతిని ఏమంటారు?**

1.  2. కెర్బ్ డ్రిల్
3. ట్రాఫిక్ డ్రిల్  4. కిడ్స్ డ్రిల్

**77. ఇన్ ద బజార్స్ ఆఫ్ హైదరాబాద్ అనే గేయాన్ని రచించినది ఎవరు?**

1. శ్రీమతి సరోజినీ నాయుడు
2. శ్రీమతి శారదాబాయి
3. శ్రీమతి శాంతకుమారి
4. శ్రీమతి గీత సుబ్రహ్మణ్యం

**78. వినియోగదారుల రక్షణ చట్టం ఎపుడు ఆమోదించబడినది?**

1. జులై 9, 2019
2. ఆగష్టు 10, 2010
3. ఆగష్టు 15, 2019
4. ఆగష్టు 9, 2019

**79. విద్యాహక్కు చట్టంలో గల అంశాలకు సంబంధించి ఈ క్రింది వాటిలో సరికాని దానిని గుర్తించండి?**

1. పిల్లలు నిర్దేశించిన సామర్థ్యాలు సాధించేలా బోధనాభ్యాసనం మూల్యాంకనం ఉండాలి.
2. వయసుకు తగ్గ తరగతిలో చేర్చిన తర్వాత తోటి వారితో సమానంగా ఉండటానికి ప్రత్యేక శిక్షణ అవసరం లేదు.
3. ఎలిమెంటరీ విద్య పూర్తయ్యే వరకు పిల్లలకి ఎలాంటి బోర్డు పరీక్షలు నిర్వహించరాదు.
4. బడిలో చేరిన పిల్లల పేర్లు తీసివేయడం అదే తరగతిలో కొనసాగించడం చేయరాదు.

**80. ప్రకృతి యొక్క రహస్యాల గురించి తెలియజేసే మాతృక గ్రంథాలు?**

1. ఉపనిషత్తులు  2. అరణ్యకాలు
3. బ్రాహ్మణులు  4. అథర్వణవేదం

**81. హరప్పా నాగరికత వికసించిన కాలం?**

1. క్రీ.పూ. 2500-1700
2. క్రీ.పూ. 2500-1600
3. క్రీ.పూ. 2500-1500
4. క్రీ.పూ. 2500-1800

**82. ఆంధ్రప్రదేశ్లో రాతి చిత్ర కళా స్థావరాలు సంబంధించి నందిపాడు కూడా ఒక ప్రముఖమైనటువంటి స్థావరాన్ని కలిగి ఉంది. మరి ఇది ఏ జిల్లాలో ఉంది?**

1. నెల్లూరు  2. ప్రకాశం
3. చిత్తూరు  4. కడప

**83. ఆంధ్రప్రదేశ్ పీఠభూమి ప్రాంతాల్లో వర్షాకాలం?**

1. జూన్-నవంబర్  2. జూన్-అక్టోబరు
3. జూన్-డిసెంబరు  4. జూన్-సెప్టెంబరు

**84. అరోమా కొండ ఎత్తు?**

1. 1690మీ  2. 1685 మీ.
3. 1698మీ  4. 1683మీ

**85. ప్రపంచంలో ఎత్తైన పీఠభూమి అయినటువంటి టిబెట్ పీఠభూమి సముద్ర మట్టం నుండి ఎన్ని మీటర్లు ఎత్తులో కలదు?**

1. 4000-6000  2. 4000-6500
3. 3500-6000  4. 3500-6000

# DSC (S.A. SOCIAL ) MODEL PAPER

**86.** ఈ క్రింది వాటిలో సరికాని అంశం?
1. రేఖాంశాలు ప్రామాణిక రేఖాంశం నుండి తూర్పు దక్షిణ దూరాన్ని కొలుస్తాయి.
2. రేఖాంశాలు మధ్యాహ్న రేఖలు
3. రేఖాంశాలు అదృశ్యంగా ఉండే నిలువ వరుసలు.
4. రేఖాంశాలు పొడవులో సమానంగా ఉంటాయి.

**87.** ప్రపంచంలో మొట్టమొదటి అతుకులు లేని ఖగోళ గ్లోబును ఎవరి సామ్రాజ్యంలో రూపొందించారు?
1. బాబర్ 2. హుమాయున్
3. జహాంగీర్ 4. షాజహాన్

**88.** హేలీ తోకచుక్క ప్రతి 76 సంవత్సరాలకు ఒకసారి భూమికి దగ్గరగా వస్తుంది. ఇది చివరిసారిగా ఏ



సంవత్సరంలో కనిపించింది?
1. 1986 2. 1984
3. 1989 4. 1990

**89.** ఏ సంవత్సరం వరకు మన సౌర కుటుంబంలో తొమ్మిది గ్రహాలు ఉండేవి?
1. 2006 2. 2008
3. 2010 4. 2005

**90.** 1869లో సూయజ్ కాలువ అందుబాటులోకి రావటం వలన ఐరోపా నుండి భారతదేశానికి ఎన్ని కిలోమీటర్ల దూరం తగ్గింది?
1. 3000 కి.మీ. 2. 5000 కిమీ
3. 4000 కి.మీ. 4. 7000 కి.మీ.

**91.** క్రింది వానిలో ఏ రాష్ట్రం గుండా కర్కాటక రేఖ ప్రయాణించదు?
1. రాజస్థాన్ 2. ఛత్తీస్‌ఘడ్
3. ఒడిశా 4. త్రిపుర

**92.** రఘు స్నేహితుడు భారతదేశంలో భూ సరిహద్దును పంచుకోని దేశం నుండి వచ్చాడు. ఆ దేశాన్ని గుర్తించండి?
1. భూటాన్ 2. బంగ్లాదేశ్
3. తజికిస్తాన్ 4. నేపాల్

**93.** తూర్పు కనుమల్లో ఎత్తైన శిఖరం ఏది?
1. అనైముడి 2. కాంచనగంగ
3. ఖాశి 4. మహేంద్రగిరి

**94.** ప్రపంచంలో అతిపెద్ద నదీపరివాహక ప్రాంతంగా దేనిని పిలుస్తారు
1. అమెజాన్ నది పరివాహక ప్రాంతం
2. బ్రహ్మపుత్ర నదిపరివాహక ప్రాంతం
3. నైలు నది పరివాహక ప్రాంతం
4. గోదావరి నదీ పరివాహక ప్రాంతం

**95.** టిబెట్‌లో త్సాంగ్ పో అని, బంగ్లాదేశ్‌లో జమున అని కింది ఏ నదిని పిలుస్తారు?
1. బ్రహ్మపుత్ర 2. గంగా
3. సింధూ 4. నర్మదా

**96.** నర్మదా నది యొక్క జన్మస్థానం
1. సాత్పూరా 2. బ్రహ్మగిరి
3. అమర్ కంటక్
4. పశ్చిమ కనుమల వాలు

**97.** క్రింది సరస్సులలో ఉప్పునీటి సరస్సు ఏది?
1. సాంబార్ 2. ఉలర్
3. దాల్ 4. గోవింద సాగర్

**98.** బ్రిటిష్ సామ్రాజ్యంలో ప్రారంభించబడిన మొదటి అటవీ పాఠశాల అయిన ది ఇంపీరియల్ ఫారెస్ట్ స్కూల్ భారతదేశంలో ఎక్కడ గలదు?
1. మేఘాలయ 2. సిక్కిం
3. డెహ్రాడూన్ 4. ఉత్తరాఖండ్

**99.** కురుములు, కురుబలు, గొల్లలు అని పిలువబడే పసుపు పోషక సమూహాలు క్రింది ఏ ప్రాంతంలో ఉన్నాయి?
1. ఉత్తర భారతదేశం
2. దక్షిణ భారతదేశం
3. పశ్చిమ భారతదేశం
4. తూర్పు భారతదేశం

**100.** లూయిా 16 పాలనలోని ఫ్రాన్స్ తమ ఉమ్మడి శత్రువు అయిన బ్రిటన్ నుండి అమెరికాలోని ఎన్ని వలస ప్రాంతాలు స్వాతంత్ర్యం పొందటంలో సహాయం చేసింది?
1. 10 వలస ప్రాంతాలు
2. 12 వలస ప్రాంతాలు
3. 13 వలస ప్రాంతాలు
4. 14 వలస ప్రాంతాలు

**101.** ది సోషల్ కాంట్రాక్ట్ పుస్తకాన్ని రచించినది ఎవరు?
1. నెపోలియన్ 2. లూయిా 16
3. రూసో 4. అరిస్టాటిల్

**102.** విప్లవాత్మక పాత్రికేయులు అయిన 'జీన్ పాల్ మారా' యొక్క వార్తాపత్రిక పేరు ఏమిటి?
1. లామి దూ పేపర్
2. లామి దూ పీపుల్
3. క్లామీ డోంట్ పీపుల్
4. కం టు పీపుల్

**103.** భారత రాజ్యాంగంలో పౌర విధులు గురించి పేర్కొన్న అధికరణ?
1. 51 2. 51(ఎ)
3. 52 4. 54(బి)

**104.** బ్రిటిష్ ఇంజనీర్లు కరాచీ లాహోర్ నగరాల మధ్య రైలు మార్గాలు వేయడానికి తవ్వకాలు జరిపిన సంవత్సరం?
1. 1850 2. 1857
3. 1847 4. 1853

**105** తవ్వకాలలో బయటపడిన రాతి పనిముట్లు నంద గ్రామంలో లభించాయి. మరి ఈ గ్రామం ఏ రాష్ట్రంలో కలదు?
1. మహారాష్ట్ర 2. మధ్యప్రదేశ్
3. కర్ణాటక 4. ఆంధ్రప్రదేశ్

**106.** కోస్తా ఆంధ్రలో గల జిల్లాలు మొత్తం?
1. 6 2. 4
3. 9 4. 5

**107.** కొండపల్లి కొండలు ఏ జిల్లాలో కలవు?
1. యన్‌టిఆర్ 2. గుంటూరు
3. కర్నూలు 4. విశాఖపట్నం

**108.** క్రింది ఏ ఓడరేవులో 17వ శతాబ్దంలో భారతదేశ పశ్చిమ తీరంలో అత్యంత ముఖ్యమైన ఓడరేవుగా పిలువబడే డచ్ మరియు ఇంగ్లీష్ వారి వాణిజ్యంకి వినియోగించుకునేవారు.
1. సూరత్ 2. కంబాయ్
3. కాలికట్ 4. గోవా

**109.** చింట్ అనగా అర్థం ఏమిటి?
1. చిన్న గీతల డిజైన్
2. చిన్న గళ్ళ డిజైన్
3. చిన్న పూల డిజైన్
4. చిన్న అలంకార డిజైన్

**110.** క్రింది ఏ సంవత్సరంలో బ్రిటిష్ ప్రభుత్వం ముద్రించిన నూలు వస్త్రాలు - చింట్ వాడకాన్ని నిషేధిస్తూ ఇంగ్లాండ్లో ఒక చట్టం రూపొందించింది?
1. 1730 2. 1700
3. 1720 4. 1750

**111.** భారతదేశంలోనే మొదటి పత్తి స్పిన్నింగ్ మిల్లును 1854లో ఎక్కడ ఏర్పాటు చేయడం జరిగింది?
1. పూణే 2. బొంబాయి
3. మద్రాస్ 4. మచిలీపట్నం

**112.** 1800లో టిప్పు సుల్తాన్ మరణానంతరం క్రిందివారిలో ఎవరు మైసూరుని పర్యటించి వందలాది స్మెల్టింగ్ కొలిములలో వూడ్జ్ ఉక్కును ఉత్పత్తి చేసే సాంకేతికతను మనకు వివరించారు?
1. మైకెల్ ఫారడే 2. 1 మాత్రమే
3. ఫ్రాన్సిస్ బుచానన్ 4. ఫ్రాన్సిస్ మెగ్లిన్

**113.** 1783వ సంవత్సరంలో కలకత్తాకు వచ్చి కంపెనీ నియమించిన సుప్రీంకోర్టులో జూనియర్ జడ్జిగా నియమింపబడ్డ వ్యక్తి ఎవరు?
1. హెన్రీ థామస్ 2. విలియం జేమ్స్
3. విలియం జోన్స్ 4. ఏదీకాదు

**114.** ప్రాచీన సంస్కృత గ్రంథాల అధ్యయనానికి చెంది ఏ సంవత్సరంలో బెనారస్‌లో హిందూ కళాశాలను స్థాపించారు?
1. 1784 2. 1791
3. 1795 4 1793

**115.** క్రిందివారిలో 1835 ఆంగ్ల విద్య చట్టాన్ని ప్రవేశపెట్టినది ఎవరు?
1. మెకాలే 2. థామస్
3. మన్రో 4. చార్లెస్ ఉడ్

**116.** సహజ వాతావరణం మాత్రమే సృజనాత్మక అభ్యసనాన్ని ప్రోత్సహిస్తుందని కాబట్టి తన పాఠశాలను కలకత్తాకు 100 కిలోమీటర్ల దూరంలో గ్రామీణ నేపథ్యంలో ఏర్పాటు చేయాలని ఎంచుకున్న వ్యక్తి ఎవరు?
1. రవీంద్రనాథ్ ఠాగూర్
2. శ్రీ అరవింద్ గోష్
3. మహాత్మా గాంధీ
4. కస్తూర్బా గాంధీ

**117.** క్రింది వారిలో బ్రహ్మ సమాజాన్ని స్థాపించిన వ్యక్తి ఎవరు?
1. రాజా రామ్మోహన్ రాయ్
2. ఈశ్వర్ చంద్ర విద్యాసాగర్
3. జ్యోతిరావు బాపులే
4. స్వామి దయానంద సరస్వతి

**118.** 1875లో స్వామి దయానంద సరస్వతి గారిచే క్రింది ఏ సమాజాన్ని స్థాపించడం జరిగింది?
1. బ్రహ్మ సమాజం 2. ఆర్యసమాజం
3. ద్రవిడ సమాజం 4. ఏదీకాదు

**119.** క్రింది వాటిలో సరైనదాన్ని గుర్తించండి?
1. సత్నామి ఉద్యమం - ఘాసీదాస్
2. ఛండాల తెగ - హరిదాస్ ఠాగూర్
3. ఎలవ కులం - శ్రీ నారాయణ గురు
4. పైవన్నీ

**120.** 1873లో జ్యోతిరావు పూలే క్రింది వాటిలో ఏ పుస్తకాన్ని రచించారు?
1. సత్యశోధక్
2. బానిసత్వం 3. అంటరానితనం
4. అందరూ సమానమే

**121.** క్రింది వారిలో కలకత్తాలోని హిందూ కళాశాలలో ఉపాధ్యాయుడుగా పనిచేస్తూ తీవ్రవాద భావాలను ప్రేరేపిస్తూ ఆధిపత్య భావనలను ప్రశ్నించమని తన విద్యార్థులను ప్రోత్సహించిన వ్యక్తి ఎవరు?
1. స్వామి వివేకానంద 2. కేశవ చంద్రసేన్
3. హెన్రీ డెరోజియో 4. పెరియార్

**122.** పావర్టీ అండ్ అన్ బ్రిటిష్ రూల్ ఇన్ ఇండియా అనే పుస్తకాన్ని రాసింది ఎవరు?
1. ఉమేష్ చంద్ర బెనర్జీ 2. బదురుద్దీన్ త్యాబ్జి
3. దాదాబాయి నౌరోజీ 4. ఏ.ఓ. హ్యూమ్

**123.** జ్యోతిరావు పూలే బాలికల కోసం పాఠశాలలను ఎక్కడ స్థాపించారు?
1. పూణే 2. మహారాష్ట్ర
3. మధ్యప్రదేశ్ 4. గుజరాత్

**124.** గాంధీజీ చితా బస్మాన్ని ఎక్కడ నిమజ్జనం చేసారు?
1. కాశీలోని గంగా నదిలో
2. అలహాబాద్‌లోని త్రివేణీ సంగమంలో
3. బ్రహ్మపుత్ర నదిలో
4. గోదావరి నదిలో

**125.** హరిజనులు నేడు అనర్హులుగా ఉండటానికి అగ్రవర్ణాల వారే కారణం అని వాదించినది ఎవరు?
1. అంబేద్కర్ 2. గాంధీ
3. కె.ఎమ్. మున్షి 4. హెచ్.జె. ఖండేకర్

**126.** మొదట రాజ్యాంగం ఏర్పాటు చేసినపుడు కేంద్ర జాబితాలో లేని అంశం?
1. పన్నులు 2. రక్షణ
3. విదేశీ వ్యవహారాలు 4. విద్య

**127.** దక్షిణ భారత ప్రజల తరుపున హెచ్చరిక చేసారు. హిందీని బలవంతంగా తమపై రుద్దితే భారతదేశం నుండి విడిపోతామని కొందరు బెదిరించారు" అని రాజ్యాంగ సభలో చెప్పినది ఎవరు?
1. అంబేద్కర్
2. కృష్ణమూర్తి అయ్యంగార్
3. టి.టి. కృష్ణమాచారి
4. సుబ్రహ్మణ్యం శాస్త్రి

**128.** సాంఘిక శాస్త్ర విద్యా ప్రణాళిక ఆవిర్భవించిన



సంవత్సరం?
1. 1917 2. 1619
3. 1916 4. 1719

**129.** ఎపిపిక్యూ - చారిత్రక కట్టడాలు అని పాఠ్యాంశ మును చేర్చుటకు దోహదపడిన మౌలికాంశం
1. స్వాతంత్ర్య ఉద్యమ చరిత్ర
2. పరిసరాల పరిరక్షణ
3. శాస్త్రీయ ధోరణి
4. భారతదేశ సాంస్కృతిక సంపద

# DSC (S.A. SOCIAL ) MODEL PAPER

**130.** 1947కు ముందు మన దేశంలో ఉండేటటువంటి రాచరిక సంస్థానాల యొక్క సంఖ్య
1. 560  2. 561
3. 562  4. 563

**131.** విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దవలసిన బాధ్యతను వహించేది?
1. సమాజం  2. ఉపాధ్యాయులు
3. తల్లిదండ్రులు  4. పాఠశాల

**132.** పని ఆధారిత వద్యకు ప్రాధాన్యత ఇచ్చింది?
1. భారతీయ విద్యా విధానం
2. బేసిక్ విద్యావిధానం
3. మాధ్యమిక విద్యా విధానం
4. విశ్వవిద్యాలయాల కమిషన్

**133.** ఉపాధ్యాయుడు ఏ.పి.లో ఉన్న ప్రముఖ చారిత్రక ప్రదేశాల గురించి తెలియజేయటానికి ఏ బోధనా పద్ధతి విద్యార్థులు అవగాహన చేసుకుంటారు?
1. కథా పద్ధతి  2. వనరుల పద్ధతి
3. సమస్య పరిష్కార పద్ధతి  4. చర్చ పద్ధతి

**134.** పని ఆధారిత విద్యకు ప్రాధాన్యత ఇచ్చింది?
1. భారతీయ విద్యా విధానం
2. బేసిక్ విద్యా విధానం
3. మాధ్యమిక విద్యావిధానం
4. విశ్వవిద్యాలయాల కమిషన్

**135.** గోల్కొండ కోట అనునది
1. సహజ వనరు  2. చారిత్రక వనరు
3. వాగ్నయవనరు  4. ఏదీకాదు

**136.** ఈ క్రింది వాటిలో రాష్ట్ర మరియు నగర పరిపాలన విధానాలు తెలుపటానికి అనువయినటువంటి చార్ట్‌ను గుర్తించండి.
1. ప్రవాహపు చార్టు
2. వంశవృక్షపు చార్టు  3. కాలక్రమ చార్టు
4. టాబ్యులేషన్ చార్టు

**137.** పటం తయారీకి సంబంధించిన అంశం?
1.  2. దిశ
3. దిక్సూచి  4. గుర్తులు

**138.** క్రమబద్ద శిక్షణ ఉపగమనంను ఏ సం.లో ఉపయోగించారు?
1. 1960  2. 1970
3. 1980  4. 1990


**139.** రాష్ట్రస్థాయిలో ఎవరి ఆధ్వర్యంలో పాఠ్య పుస్తకాలను అభివృద్ధి పరచడం జరుగుతుంది?
1. ఆర్‌విఎమ్  2. ఎస్‌సిఇఆర్‌టి
3. డిఐఇటి  4. విద్యాశాఖ

**140.** బోధన సమయంలో తరగతి గదిలో జరిగే చర్యలు దీనిలో భాగం
1. నిర్మాణాత్మక మూల్యాంకనం
2. సంగ్రహణ మూల్యాంకనం
3. నిరంతర మూల్యాంకనం
4. ఏదీకాదు

**141.** పిల్లలు రాసిన గేయాలు కథలు గీసిన చిత్రాలు ఉంచబడిన ఫైల్‌ను ఇలా అంటారు.
1 కనెక్ట్ టోటల్ రికార్డు
2. క్రిమిలేటివ్ రికార్డు  3. పోర్టు ఫోలియో
4. క్రమ అభివృద్ధి పత్రం

**142.** సాధారణంగా బేస్ లైన్ టెస్ట్ నిర్వహించే నెల
1. జులై  2. ఆగష్టు
3. జూన్  4. నవంబరు

**143.** ఒక విషయానికి సంబంధించిన సామాగ్రి బోధనోపకరణాలు ఒక ప్రత్యేక గదులుపద్ధతి ప్రకారం వినియోగించుటకు ఏర్పాటు చేసిన గదికి ఏమని



పేరు?
1. పాఠశాల స్టోర్ రూమ్  2. ప్రయోగశాల
3. గ్రంథాలయం  4. పైవన్నీ

**144.** క్రింది వాటిలో సాంఘిక శాస్త్ర ప్రయోగశాల వనరు ఏది?
1. గ్లోబు  2. మ్యాపు
3. వర్షమాపకం  4. పైవన్నీ

**145.** వివిధ రకాల శాస్త్రీయ ప్రయోగశాలలో ఈ సామాజిక వనరులకు ఉదాహరణ
1. శాస్త్రీయ వనరులు  2. ఆర్థిక వనరులు
3. భౌగోళిక వనరులు
4. చారిత్రక వనరులు

**146.** సాంఘిక శాస్త్ర ప్రయోగశాలలో ముడి సామాగ్రి
1. కార్డు బోర్డు  2. ప్లైవుడ్
3. రంగు కాగితాలు  4. పైవన్నీ

**147.** సాంఘిక శాస్త్ర బోధన అభ్యసన ఉపయోగపడే ప్రయోగశాల ఏది?
1. పాఠశాల  2. బ్యాంకు
3. సమాజం  4. తరగతి గది

**148.** విద్యార్థులలో అన్వేషణ పరిశోధన పరిశీలన మొదలుకున్నవి వాటి పట్ల అవగాహన కలిగించుకోవటానికి దోహదపడేవి
1. ప్రయోగశాల  2. గ్రంథాలయం
3. పాఠ్యగ్రంథం  4. ఆడిటోరియం

**149.** ఈ క్రింది వాటిలో వార్షిక ప్రణాళికలో లేనిది
1. బోధించవలసిన యూనిట్లు
2. లక్ష్యాలు స్పష్టీకరణలు
3. నెలల వారీగా బోధించవలసినట్లు యూనిట్లు
4. పైవన్నీ

**150.** వార్షిక పథకం ఆధారంగా ముందుగా రూపొందించాల్సిన పథకం కానిది
1. పిరియడ్  2. యూనిట్
3. సమగ్రపతకం  4. 1&3

**151.** పిరియడ్ పథకంలో ఏ సోపానంలో విద్యార్థులు జట్లలో చర్చిస్తారు?
1. 2  2. 3  3. 4  4. 5

**152.** రాజు అనే ఉపాధ్యాయుడు పరస్పర సంబంధం గల విషయాలను ఒక దగ్గర చేర్చి ఈ క్రింది పథకం రూపొందించెను?
1. పాఠ్య పథకం  2. యూనిట్ పథకం
3. వార్షిక  4. పైవన్నీ

**153.** స్థానిక వనరులను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకొనుటకు అవసరం అయ్యే పథకం
1. వార్షిక  2. యూనిట్
3. పిరియడ్  4. కార్యచరణ పథకం

**154.** హెర్బర్ సోపానాలలో నాలుగో సోపానం ఏది?
1. ప్రేరణ  2. వినియోగం
3. ప్రదర్శించడం  4. పునర్విమర్శ

**155.** చాలా జాగ్రత్తగా ఎంపిక చేసి విద్యార్థుల అవసరాలకు అభిరుచులు కనుగొనంగా సంబంధాలు నేర్పరచటానికి వేరు చేసిన విషయ బాహ్య రూపమే యూనిట్
1. ప్రస్టస్  2. ట్రస్ట్ &
3. సామ్ ఫర్డ్  4. ఏదీకాదు

**156.** లక్ష్యాల వివరణ విషయ సామాగ్రి ఎంపిక కూర్పు పద్ధతి విధానం మొదలైనవి కలిగి ఉండే పాఠ్య పథకం
1. కొఠారి  2. బైనింగ్ & బైనింగ్
3. బోసింగ్  4. స్టివేన్‌సన్

**157.** హెలెన్ మరియు రేయానోన్ విద్యావేత్తలు ఎన్ని రకాల నైపుణ్యాలను గుర్తించారు?
1. 10  2. 14  3. 15  4. 17

**158.** పిరియడ్ పతక రచనలు గల సోపానాలు ఎన్ని?
1. 4  2. 5  3. 6  4.7

**159.** సాంఘిక శాస్త్ర బోధన అభ్యసన ఉపయోగపడే ప్రయోగశాల ఏది?
1. పాఠశాల  2. బ్యాంకు
3. సమాజం  4. తరగతి గది

**160.** ఈ క్రింది వాటిలో పరిమాణాత్మకమైనది ఏది?
1. పరీక్ష  2. మాపనం
3. మూల్యాంకనం  4. పైవన్నీ

జవాబులు: 1)2, 2)1, 3)1, 4)3, 5)4, 6)1, 7)1, 8)2, 9)4, 10)1, 11), 12)3, 13)2, 14)3, 15)1, 16)4, 17)1, 18)1, 19)3, 20)2, 21)1, 22)3, 23)1, 24)1, 25)3, 26), 27)2, 28)2, 29)3, 30)4, 31)4, 32)3, 33)3, 34)4, 35)4, 36)3, 37)4, 38)4, 39)1, 40)2, 41), 42)3, 43)3, 44)2, 45)1, 46)3, 47)3, 48)1, 49)4, 50)2, 51)3, 52)3, 53)3, 54)1, 55)1, 56)2, 57)4, 58)3, 59)1, 60)1, 61)1, 62)3, 63)1, 64)2, 65)2, 66)1, 67)2, 68)4, 69)3, 70)1, 71), 72)1, 73)4, 74)4, 75)3, 76)2, 77)1, 78)4, 79)2, 80)1, 81)1, 82)1, 83)1, 84)1, 85)1, 86), 87)3, 88)1, 89)1, 90)4, 91)3, 92)3, 93)4, 94)1, 95)1, 96)3, 97)1, 98)1, 99)2, 100)3, 101), 102)2, 103)2, 104)4, 105)2, 106)3, 107)1, 108)1, 109)3, 110)3, 111)2, 112)3, 113)3, 114)2, 115)1, 116)1, 117)1, 118)2, 119)4, 120)2, 121)3, 122)3, 123)2, 124)2, 125)4, 126)4, 127)3, 128)3, 129)4, 130)3, 131), 132)2, 133)2, 134)2, 135)2, 136)1, 137)2, 138)2, 139)2, 140)1, 141)3, 142)3, 143)2, 144)4, 145)1, 146), 147)3, 148)1, 149)2, 150)2, 151)2, 152)2, 153)2, 154)2, 155)3, 156)2, 157)2, 158)2, 159)3, 160)4



**N.Jagadeesh,**
**Content Writer**
**V. J. Study Circle**

## GENERAL KNOWLEDGE (CURRENT AFFAIRS) FOR ALL COMPITATIVE EXAMS-2025

**1) Choose the correct statements regarding to Kho Kho World Cup 2025**
A. 2025 Kho Kho World Cup was hosted by India.
B. It was held at the Indira Gandhi Indoor Stadium, New Delhi between the 13-19 January 2025
C. Men's Title Winner was Indian Men's Team, & Runner was Nepal
D. Women's Title Winner was Indian Women's Team, & Runner was Nepal
A) A, B, Cand D  B) D and B
C) B and C  D) A and B

**2) Match the following**
Name of the Tournament
1. 2025 Australian Open Men's Singles Title Winner
2. 2025 Australian Open Women's singles title winner
3. 2025 1CC men's Champions Trophy winner
4. 2025 men's and Women's Kho Kho World Cup Winners
Winners of the Titles
a) Madison Keys (United States)
b) Jannik Sinner (Italy)
c) India Team
d) Indian Men's and Women's Teams
Choose the correct Option:
A) 1-d, 2-C, 3-b, 4-a.
B) 1-d, 2-a,3-b, 4-c.
C) 1-b, 2-C, 3-a, 4-b
D) 1-b 2-a 3-c, 4-d

**3) Which of the following sports are included in the Olympic Games to be held in Los Angeles in 2028.**
A) baseball/softball, cricket (T20),
B) flag football, lacrosse (sixes), squash.
c) baseball/softball, cricket (T20), flag football, lacrosse (sixes), squash,
D) baseball/softball, cricket (T20), Boxing

**4) Who has been re-elected as a new Chairman of ICC men's cricket committee.**
A) Sourav Ganguly
B) Keir Starmer
C) Mark Carney
D) Jay Shah

**5) 2025 May 4 - May 15 , 7th Khelo India Youth Games held in which state?**
A) Delhi  B) Pune
C) Tamil Nadu  B) Bihar

**ANSWERS**
1)A  2)D  3)C
4)A  5)D



**Y. Mallikharjuna Rao**
**MPPS Kottapalli,**
**Palnadu**

# డియస్సీ గ్రూప్-1, గ్రప్-2 జె.ఎల్.,

# జాగ్రఫీ



**వర్షం - నదులు**

- వర్షం ఏర్పడటానికి ప్రధాన కారణం – జలచక్రం
- నీరు పల్లపు ప్రాంతాలలో ప్రవహిస్తూ నదులుగా ఏర్పడి తిరిగి సముద్రంలో కలుస్తుంది. ఈ ప్రక్రియ నిరంతరం జరగడాన్నే జలచక్రం అంటారు.
- భాష్పీభవనం : జల వనరుల నుండి నీరు ఆవిరిగా మారడం.
- ద్రవీభవనం : నీటి ఆవిరి తిరిగి నీరుగా మారటం.
- మేఘాలు : గాలి పై భాగంలో వేలాడుతున్న చిన్న చిన్న నీటి బిందువుల సమూహం.
- అవపాతం : గాలిలో తేమ వివిధ రూపాలలో నేలకు చేరటం.
- ఆర్ద్రత : గాలిలోకి చేరిన నీటి ఆవిరి.
- జెట్ స్ట్రీమ్ : ట్రోపో ఆవరణంలో వీచే వేడి రాశుల వలన అల్పపీడనం ఏర్పడుతుంది.
- ఎన్‌నినో : పసిఫిక్ మహాసముద్రంలో పెరూ తీరంలో అల్పపీడనం ఏర్పడును.
- లానినో : ఎల్‌నినోకు వ్యతిరేకంగా అధిక పీడనం ఏర్పడుతుంది.
- అభిసరణ : అనగా ఆ ప్రాంతానికి బయట నుండి గాలులు వీస్తాయి.
- అపసరం : అనగా ఆ ప్రాంతం నుండి బయటకు గాలులు వీస్తాయి.
- భూమి ఉపరితలంలో 71% పైగా నీరు ఆవరించి ఉన్నది.
- నది సముద్రానికి దగ్గరైనపుడు ఆ సమయంలో తనతో ఇసుకను, ఒండ్రును తీసుకెళ్ళలేదు. ఇవన్నీ ఆ ప్రాంతంలోనే మేట వేస్తాయి. దీనినే డెల్టా అంటారు. ఉదా. : గోదావరి డెల్టా, కృష్ణాడెల్టా
- బంగాళాఖాతంలో ఏర్పడే తుఫానులు జూన్-డిసెంబరు నెలల మధ్యలో సంభవిస్తాయి.
- కలుషిత నీరు త్రాగటం వలన కలరా, కామెర్లు వంటి అంటురోగాలు వస్తాయి.

**కాలాలు**

1. నైరుతీ ఋతుపవన కాలం : జూన్ – సెప్టెంబరు
2. ఈశాన్య ఋతుపవనకాలం : అక్టోబరు – నవంబరు
3. శీతాకాలం : డిసెంబరు – ఫిబ్రవరి
4. వేసవి కాలం : మార్చి – మే

- పశ్చిమ కనుమలు ఎత్తుగా ఉండడంలో నైరుతి ఋతుపవనాలు రెండుగా విడిపోతాయి.
  అవి 1. అరేబియా శాఖ 2) బంగాళాఖాతపు శాఖ.



- ఐటిసి 2 ప్రాంతం కర్కటరేఖ మరియు మకరరేఖల మధ్య కలదు. ఫలితంగా భారతదేశానికి ఋతుపవనాలు వస్తాయి.

**1. జన చక్రం అనగా**

1. ఒకసారి మాత్రమే సంభవిస్తుంది.
2. నిరంతర ప్రక్రియ కాదు.
3. చాలా అరుదుగా సంభవిస్తుంది.
4. ఒక నిరంతర ప్రక్రియ

**2. క్రింది వాటిని పరిశీలింపుము.**

ప్రతిపాదన (ఎ) : ఈశాన్య ఋతుపవనాల వలన తుఫానులు సంభవిస్తాయి.

కారణం (ఆర్) : బంగాళఖాతంలో ఏర్పడిన అల్పపీడనాల వలన.

1. (ఎ) మరియు (ఆర్) సరైనవే మరియు (ఆర్), (ఏ)కు సరైన వివరణ
2. (ఎ) మరియు (ఆర్) రెండూ సరైనవే, కాని (ఆర్), (ఏ)కు సరైన వివరణ కాదు.
3. (ఎ) నిజం కాని (ఆర్) తప్పు.
4. (ఎ) తప్పు కాని (ఆర్) నిజం.

**3. గాలిలో తేమ, భూమిపై పడుటను ఈ విధంగా పిలుస్తారు.**

1. ఆర్ద్రత　　2. హిమపాతము
3. అవపాతము　　4. భాష్పీభవనము

**4. తుఫానులకు సంబంధించి సరియైనది?**

1. కాలానుగుణంగా సంభవించవు
2. కాలానుగుణంగా సంభవిస్తాయి.
3. వరదల సమయంలో భోజనం అతిగా చేయాలి
4. డయేరియా వచ్చినపుడు టీ త్రాగగూడదు.

**5. క్రింది వాటిని జతపరుచుము.**

| | |
|---|---|
| 1. ఆర్ద్రత | ఎ. గాలిలోకి చేరిన నీటి ఆవిరి |
| 2. ద్రవీభవనం | బి. నీటి ఆవిరి తిరిగి నీరుగా మారడం. |
| 3. మేఘాలు | సి. గాలి పై భాగములో వేలాడుతున్న చిన్నచిన్న నీటి బిందువుల సమూహం |
| 4. భాష్పీభవనం | డి. జలవనరుల నుండి నీరు ఆవిరిగా మారడం. |

1. 1-ఎ,2-బి,3-సి,4-డి
2. 1-డి,2-సి,3-బి,4-ఎ
3 1-బి,2-డి,3-ఎ,4-సి
4. 1-సి,2-డి,3-బి,4-ఎ

**6. వరద మైదానాలు ఇక్కడ ఏర్పడును.**

1. నది చివర ఒడ్డుపైన
2. సముద్రపు అంచున
3. నది మధ్య భాగంలో
4. నది ఒడ్డుకు, నది ప్రధాన కాలువకు మధ్య

**7. క్రింది వాటిని పరిశీలింపుము.**

ప్రతిపాదన (ఎ) : గోదావరి మరియు కృష్ణా నదుల వలన డెల్టాలు ఏర్పడుతున్నాయి.

కారణం (ఆర్) : నది సముద్రానికి దగ్గరైనపుడు నెమ్మదిగా ప్రవహిస్తుంది.

1. (ఎ) మరియు (ఆర్) రెండూ సరైనవే, కాని (ఏ)కు (ఆర్) సరైన వివరణ కాదు.
2. (ఎ) మరియు (ఆర్) సరైనవే మరియు (ఏ)కు (ఆర్) సరైన వివరణ
3. (ఎ) నిజమైనది కాని (ఆర్) నిజమైనది కాదు.
4. (ఎ) నిజమైనది కాదు కాని (ఆర్) నిజమైనది.

**జవాబులు :** 1)4, 2)1, 3)3, 4)2, 5)1, 6)4, 7)2



పాదం సుధాకర్
ఫ్యాకల్టీ

# SSC, RRB, PSC Police, Bank Exams

# REASONING Mising Numbers

(Continued from last week...)

Q. 126, 64, 72, 171, ?, 6109.

Find the missing number ?

A) 748　　B) 648
C) 948　　D) 848　　E) 628

Ans. : (A) 748.

Explanation :

$126 x 0.5+1^3=63+1=64$
$64 x 1+2^3=64+8=72$
$72 x 2+3^3=144+27=171$
$171 x 4+4^3=684+64=748$
$748 x 8+5^3=5984+125=6109$

Q. 8,32,67, 115, 178, ?

A) 255　　B) 249　　C) 258
D) 261　　E) 238

Ans. : 258

Explanation :

$8+(5^2-1)=8+25-1=8+24=32$
$32+(6^2-1)=32+(36-1)=32+35=67$
$67+(7^2-1)=67+(49-1)=67+48=115$
$115 + (8^2-1)$
$= 115+(64-1)=115+63=178$
$178+(9^2-1)=178+(81-1)$
$=178+80=258$

Q. Find the missing number :

218, 270, 333, 409, 500?

A) 722　　B) 686　　C) 712
D) 608　　E) 618

Ans. : (D) 608

Explanation :

218　270　333　409　500　608
52　63　76　91　108
11　13　15　17

Q. 1944, 968, 480, 236, 114, ?.

Find the Missng number ?

A) 53　　B) 60
C) 65 D) 70　　E) 49

Ans. : (A) 53

Explanation :

1944/2 - 4 = 972-4=968
968/2 - 4 = 484 - 4 = 480
480/2 - 4 = 240-4=236
236/2 - 4 = 118-4 = 114
114/2 - 4 = 57-4
= 53 is missing number.

Q. 6, 25, 102, 411, 1648, ?

A) 2891　　B) 3765　　C) 6597
D) 5298　　E) 4297

ANS. (C)

Explanation :

6x4+1=24+1=25
25x4+2=100+2=102
102x4+3=408+3=411
411x4+4=1644+4=1648.
1648x4+5=6592+5
=6597 is missing number.

Q. 2,10,70, ?, 10010, 170170.

Find the missing number :

A) 140　　B) 560
C) 630　　D) 420
E) 770

Ans. : (E) 770

Explanation :

2x5=10
10x7=70
70x11=770 is missing number
770x13=10010
10010x17=170170



Dr. M.Reddi Ramu,
Professor, Viswam Engineering College (Autonomous),
Madanapalli

## రచనలకు ఆహ్వానం

పోటీ పరీక్షలకు అత్యుత్తమ మెటీరియల్, గైడెన్స్ అందిస్తూ 'ప్రజ్ఞ' విద్యార్థుల మన్ననలందుకుంది. 'ప్రజ్ఞ'ను మరింత ఉపయోగకరంగా తీర్చి దిద్దేందుకు అధ్యాపకులు, ఔత్సాహికుల నుంచి రచనలను (మెటీరియల్) ఆహ్వానిస్తున్నాం. ఏపీపీఎస్సీ , టీజీపీఎస్సీ, ఆర్ఆర్బీ, ఎస్ఎస్సి, బ్యాంక్, డీఎస్సీ తదితర పోటీ పరీక్షల మెటీరియల్‌ను సులభరీతిలో విద్యార్థులకు అర్థమయ్యే విధంగా రాయగల అధ్యాపకులు మెటీరియల్‌ను 'ప్రజ్ఞ' ఇమెయిల్ (suryaapragna71@gmail.com)కు లేదా 7288890072 వాట్సప్ నెంబరుకు పంపవచ్చు. రచనతో పాటు ఫోటో, ఫోన్ నెంబర్, అడ్రస్ తదితర వివరాలను జత చేయాలి.

# GENERAL ENGLISH for All Competitive Exams

(Continued from last week...)

36. Choose the option that correctly describes how the present continuous tense is formed.
a) Subject + is + past participle of verb
b) Subject + are+ past participle of verb
c) Subject + auxiliary verb ( is / am/are ) + verb ( ing form) d) Subject+ has + verb ( present participle )

37. She plants at 8 am yesterday.
Choose the option that fits the blank
a) was watering
b) is watering c) waters
d) will water

38. Sheela (read ) books regularly.
Choose the option that fits the blank.
a) reading b) has reading
c) is read d) reads

39.It is difficult to get there. I wish I a car.
Choose the option that fits the blank.
a) have b) has
c) am d) had

40. Choose the correct negative form of the simple present tense for the pronoun "we".
a) don't b) doesn't
c) didn't d) isn't

41. Select the sentence in the simple present tense.
a) She reads books regularly.
b) They will visit us tomorrow.
c) I am watching a movie now.
d) We have seen that movie.

42. Select the sentence in the simple present tense.
a)She will be playing football later.
b)They are eating lunch right now.
c) She reads books every evening.
d) We visited that museum last year.

43. She practices the piano.
Choose the option that fits the blank.
a) sometimes b) now
c) tomorrow d) yesterday

44. She a cup of coffee for me a few minutes ago.
Choose the option that fits the blank.
a) maked b) make
c) makes d) made

45. Bullfighting is going on in Spain for centuries.
Choose the best alternative from the choices given below to replace the part ' is going '.
a) was going
b) has been going
c) has been gone
d) will be going

46. She is going to buy a new car.
This sentence talks about
a) a future action
b) a discontinued action
c) a habitual action
d) a just completed action

47. She the door and down quickly.
Choose the correct forms of verbs to fill in the blanks
a) shut ; start b)came; put
c) closed; sat d)close, sit

48. Read the following sentence carefully
A : She opened the door
B : The door opened
Now, choose the correct sentence statement
a)' open' can be used as a transitive verb only
b) ' open' can be used as a transitive verb
c) 'open' can be used as transitive verb and an intransitive verb also
d) 'open' can't be used in simple past

49. Tom ill since Christmas.
Choose the correct tense form to fill in the blank.
a) has been being
b) has been
c) has had
d) was been

50.Just as I into the bath, the fire alarm went off.
Choose the correct tense form to fill in the blank.
a) have been getting
b) have had
c) was getting d) got

51. Choose the sentence that has a verb of movement.
a)She read a novel slowly
b)She entered running
c) She slept well.
d)She informed me about her wedding.

## 12 TYPES OF TENSES

| Tense | Present | Past | Future |
|---|---|---|---|
| Simple | He drives a car | He drove a car | He will drive a car |
| Continuous | He is driving a car | He was driving a car | He will be driving a car |
| Perfect | He has driven a car | He had driven a car | He will have Driven a car |
| Perfect Continuous | He has been driving a car since morning | He had been Driving a car since 6 AM | He will have Driving a car at 6 AM tomorrow |

## TENSES

52. Choose the sentence in simple present.
a) I do not did the work
b) I did not do the work
c) I do not does the work
d) I do not do the work

53. Choose the sentence that indicates an ‘on going’ action
a) Swimming is a good exercise
b) He is going to buy a new car
c) She is writing a letter
d) Seeing Is not watching

54. Choose the option that can improve the under- lined part in the following sentence .
I had hardly reached there , when he arrived.
a) Hardly had I
b) Hardly I had
c) I have hardly
d) hardly I have had

55. Choose the FALSE statement regarding MODAL verbs.
a) Model verbs are one kind of auxiliary verbs
b) In statemens , model verbs come be used before the main verb
c) All model verbs can be used as action verbs
d) ‘Have’ is a MODAL verb

56. Choose the sentence that describes a just completed action.
a)They have had fever
b) she has finished her home work
c) He was called by his mother
d) I have a finished project with me

57. Choose the verb that cannot be used in present continuous tense.
a) like b) explain
c) complain d) shoot

58. I’ ll telephone you after I arrive.
In the above sentence, the word ‘ after’ is used
a) to talk about the future
b) to indicate past tense
c) to indicate contrary ideas
d) to expression opinion

59. Choose the sentence in simple past.
a) She reads daily
b) She read the entire book
c) I read the news paper daily
d) We read our lessons every day

60. Statistics not my favourite subject.
Choose the correct form of verb to fill in the blank
a)has b) is
c) are d) were

61. Choose the adverb that is not used with present perfect tense
a) yet b) already
c)just d) tomorrow

62. It’s time she to bed.
Choose the correct form of verb to fill in the blank.
a)had gone b) will go
c) goes d) went

63. How can you that ?
Choose the correct form of the verb that fits the blank
a) say b) said
c) says d) have said

64. The patient had died before the doctor
Choose the correct form of the verb that fits the blank.
a) arriving b) arrived
c) was arriving d) had arrived

65. India independent in 1947.
Choose the correct form of verb that fits the blank.
a) becomes b) has become
c) became d) will become

66. We didn’t meet him for many years.
The under-lined part has to be replaced by:
a) will not have met
b) haven’t met
c) hasn’t met
d) hadn’t met

67. Read the statements a and b and Choose the RIGHT option .
A : Many stories has been written by Sudha Murthy
B ; Sudha Muthy has written many stories.
a) Both a and b are correct
b) Both a and b are in correct
c) Only a is correct
d) Only b is correct

KVR Sir,
KVR English Academy app
Cell 9391057113

